www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 7 డిసెంబర్ 2024
5
చిత్తూరు

- సదస్సుల్లో వినతుల వెల్లువ
- దీర్ఘకాల సమస్యలే అధికం
- అధికారుల చెంత ప్రజల మొర
- బుట్టదాఖలు చేయొద్దని వేడుకోలు
- అర్థవంతమైన పరిష్కారం చూపుతామన్న అధికారులు

సమస్యల రెవెన్యూ

> దీర్ఘకాలపు భూ సమస్యలను శిరాక్షరాలతో తెల్లకాగితంపై లిఖించి.. ఏళ్లనాటి నుంచి మొరపెట్టుకుంటున్నా పట్టించుకోని సమస్యలను మళ్లీ.. మరో కాగితంపై రాసుకొని.. పరిష్కారం అవుతుందన్న కాంక్ష.. అధికారులు స్పందిస్తారన్న ఆఖరి ఆశతో రెవెన్యూ సదస్సులు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అయ్యా.. మా భూ సమస్య ఇదీ నాడు.. తహశీల్దార్ ఆఫీస్‌కి వచ్చాం.. మొన్నటిమొన్న కలెక్టరేట్‌లోనూ విన్నవించాం.. అయినా సమస్య అలానే ఉంది.. ఇప్పటికైనా పరిష్కారం చూపండి మహాప్రభో అంటూ సదస్సు వద్ద అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

భూ సమస్యల పరిష్కారానికే 'రెవెన్యూ సదస్సులు'

- వినతులు స్వీకరించిన ప్రభుత్వ విప్, కలెక్టర్, కడా పీడీ

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ యజమానులకు భూ హక్కుపై భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, కడా పిడి వికాస్ మరమత్ పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం మండలం గొరివిమాకులపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ప్రజల వద్ద నుంచి కలెక్టర్ నేరుగా వినతులు స్వీకరించారు. భూ సమస్యలను ఆలకించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కుప్పం ఆర్‌డీవో శ్రీనివాస రాజు, తహశీల్దార్ బాబు, డాక్టర్ సురేష్, మున స్వామి, ఆనంద రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి: జెడ్పీ చైర్మన్

ప్రజాశక్తి-వి కోట: ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని గోనుమాకులపల్లి పంచాయతీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజలకు అధికారులకు విన్నవించారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అధికారులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, బాలాజీ, ఆర్ఐ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సుకు రొంపిచర్ల మండల తహసీల్దారు కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్, రొంపిచర్ల మండల అధ్యక్షులు ఉయ్యాల రమణ పాల్గొన్నారు. అధికారులు ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి లోకేష్, ఆర్ఐ సుధాకర్ నాయక్, వీఆర్వో సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ ముబారక్, సచివాలయ సర్వేయర్ మానస, వీఆర్‌ఏ ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీ కేంద్రంలో శుక్రవారం తహశీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. 58అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగయ్య, లోకేష్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సోమల: రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి అర్జీకి తగిన న్యాయం చేస్తామని అర్జీదారులకు సమస్య పరిష్కరిస్తామని సోమల తహశీల్దార్ బెన్నురాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సును పలు శాఖల అధికారులతో ప్రజలతో నిర్వహించారు. మొత్తం65 అర్జీలు వచ్చాయని వెల్లడించారు.

తవణంపల్లి: మండలంలోని గోవిందరెడ్డిపల్లి సచివాలయంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిరిపారు. ప్రజల వద్ద నుంచి అందిన అర్జీలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఎంపీడీవో రెడ్డి బాబు, నాయకులు దిలీప్ నాయుడు, వెంటేశ్వర చౌదరి, భాస్కర్ నాయుడు, సర్పంచ్ సురేష్‌కుమార్, విఆర్‌ఓ నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని మహాసముద్రం లో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ యోగానం దం ఎండోమెంట్ సిబ్బంది, మధుసూదన్, ఆర్ఐ మధుసూదన్, మండల సర్వేయర్ లావణ్య, విఆర్‌వోలు రఘునాథ్, నవీన్, సునీల్, రామకృష్ణ, సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి హరిత, విలేజ్ సర్వేర్ శరవణ పాల్గొన్నారు.

కార్వేటినగరం: గ్రామీణ ప్రాంతాలలో భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఈ నెల 6వతేది నుంచి 30వ తేది వరకు రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు మండల తహసీల్దార్ కొమ్ము నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం సురేంద్ర నగరంలో రెవిన్యూ సదస్సులో మ్యూటేషను, రీసర్వే, నూతనంగా వివాహం చేసుకున్న వారికి రేషన్ కార్డులపై వినతులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిటి త్యాగరాజు, స్వారుపరాణి, మండల సర్వేయర్ బాబు, సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం ఈవో కృష్ణనాయక్, ఆర్ఐ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు. మండలంలోని నెలవాయి జిఎంఆర్ పురంలో సదస్సు నిర్వహించి ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు.

జవాబుదారిగా ఉండాలి: జెసి

సమస్యలు తెలుసుకుంటున్న జెసి విద్యాధరి

ప్రజాశక్తి-యాదమరి: రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చే ప్రతి వినతికి జవాబుదారీతనంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి తెలిపారు. శుక్రవారం యాదమరి మండల పరిధిలోని కుక్కలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సుకు వచ్చిన రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యాదమరి తహశీల్దార్ పార్థసారథి, డిప్యూటీ తహశీల్దార్ జయంతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వోలు, సచివాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులతో దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. మండలంలోని బేలుపల్లి పంచాయతీ కేంద్రంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరైయ్యారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహశీల్దార్ మాధవరాజు ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో భవాని, నాయకులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ర్యాలీ ప్రారంభిస్తున్న ఎస్‌పి మణికంఠ చందోలు

- ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: 62వ హోంగార్డుల ఆవిర్భవ దినోత్సవాన్ని చిత్తూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ మణికంఠ చందోలు ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మన దేశంలో హోంగార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలోనే ప్రారంభమైందన్నారు. ఆ తర్వాత 1963వ సంవత్సరంలో డిసెంబర్ 6వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయుతమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయడానికి పురుడు పోసుకుందని వివరించారు. హోంగార్డ్స్ గత 61ఏళ్లుగా పోలీసులతో ఏమాత్రం తీసిపోని విధంగా సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. శాంతి భద్రతలు కాపాడటంలో, రాత్రి గస్తీ సమయంలో, సీసీటిఎన్ఎస్ ఆపరేటర్లుగా ఎనలేని కృషి చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో పోలీసుల కంటే హోంగార్డ్స్ పని తీరు ఎంతో ప్రశంసించ తగినది. మీ కవాతు ప్రదర్శను చూసిన తరువాత పోలీసుశాఖ క్రమశిక్షణకు మారుపేరని ప్రతిబింబించింది. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు కొనసాగాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. అవినీతికి దూరంగా ఉండాలన్నారు. ఎవరికైన ఏదైనా ఉద్యోగ పరమైన సమస్యలు ఉంటే నేరుగా కలవచ్చు అని తెలిపారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికేట్‌లు అందజేశారు.

కాణిపాకం ఆలయ ఈవోగా పెంచల కిషోర్



ఎమ్మెల్యేని సత్కరిస్తున్న ఈవో

ప్రజాశక్తి-ఐరాల: కాణిపాకం ఆలయ ఈవోగా పెంచల కిషోర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్న ఆయన ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. నూతన ఈవోకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఈవో పెంచల కిషోర్ పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఈవోకి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

సమన్వయంతో బాల్యవివాహాల నియంత్రణ

కిశోర వికాసంపై అవగాహన పెంచండి: జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జెసి విద్యాధరి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సమన్వయంతో బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జెసి విద్యాధరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జెసి అధ్యక్షతన కిశోర వికాసంపై అధికారులతో సమావేశమైయ్యారు. వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రభావతి దేవి సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో హాజరైయ్యారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచాలని జాయింట్ కలెక్టర్ విద్యాధరి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని బాల్యవివాహాల నియంత్రణకు, టీనేజ్ ప్రెగ్నెన్సీ లపై దానివల్ల జరిగే అనర్థాలకు సంబంధించి ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన పెంచాలని ఆదేశించారు. జిల్లాలో 2057మంది టీనేజ్ ప్రెగ్నెన్సీలలో అందులో కుప్పం, పలమనేరులలో ఎక్కువ శాతం కలదన్నారు. కిషోర వికాసం, లింగ నిష్పత్తి సంబంధిత అంశాలపై మండల స్థాయిలో, డివిజన్ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ, కార్పోరేషన్ శాఖలతో సమావేశము నిర్వహించి కౌమార దశ బాలికలకు, చిన్న వయస్సులో గర్భం దాల్చిన వారికి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ అధికారి హైమావతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం

ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెలే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- వి కోట: రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గంధారమాకులపల్లె సమీపంలో యువ పారిశ్రామికవేత్త డియన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన డిఎన్‌కె పవర్ కాన్ మిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాంక్రీట్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల మధ్యన ఈ ప్లాంట్ ఏర్పటుతో కుప్పం, పలమనేరు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, నిర్మాణ రంగంలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. వి కోట ప్రాంతంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకొచ్చే యువ పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహకాలు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ రీజనల్ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ప్రముఖ వైద్యులు సురేష్‌లతో పాటు మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, విశ్వనాథ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరుగుతుందని నగర మేయర్ అముద ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా..

నీటి పరీక్ష పరికరాన్ని అందుకుంటున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఐఐటి తరపున అభిలాష్ నీటి పరీక్ష పరికరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఆమె కుప్పంలో పర్యటించిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎక్కువగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటిపై ఆరా తీసిన ఆమె నీటి సమస్యల వల్ల ప్రజలు కిడ్నీ సమస్యల బారిన పడుతున్నట్లు గుర్తించామన్నారు. కావున నియోజకవర్గంలోని గ్రామాలలో నీటి నాణ్యతను తనిఖీ చేసి, ప్రజలు రోగాల బారిన పడకుండా రక్షించాలన్న సదుద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన ఐఐటి వారి సహకారంతో నీటి నాణ్యత పరికరాన్ని కుప్పం ప్రజల సౌకర్యార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున పంపినట్లు తెలిపారు. త్వరలో ఇక్కడి సిబ్బందికి పరికరాన్ని వినియోగించే పద్ధతిపై శిక్షణ అందించి, గ్రామాలలో నీటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సలహాదారు నరేష్ ఆచారి పాల్గొన్నారు.

దాసరపల్లి గ్రామం వద్ద రాత్రుల్లో అక్రమంగా రాళ్లు తరలిస్తూ..

అడ్డదారుల్లో గ్రానైట్

- పర్మిట్లు లేకున్నా రైట్ రైట్..
- ఆగని అక్రమాలు
- అడ్డగోలుగా గ్రానైట్ తరలింపు
- చూసి చూడనట్లుగా అధికారులు

ప్రజాశక్తి-యాదమరి: ప్రభుత్వం మారినా అక్రమాలు ఆగలేదు. వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా సహజ సంపాదనను దోచుకున్న అక్రమార్కులు ఇప్పుడు మళ్లీ రెచ్చిపోతున్నారు. విధానాలు మారిన క్షేత్రస్థాయిలో దోపిడీదారులు తీరు మారలేదు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన దోపిడీ దొంగలు యథేచ్ఛగా గ్రానైట్ అక్రమ రవాణా చేస్తున్నారు. అరికట్టాల్సిన పోలీస్, రెవిన్యూ, మైన్స్ యంత్రాంగం చోద్యం చూస్తుండటం గమనార్హం.

రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీ, సీనరైస్ వసూల్ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించినా రహదారుల వెంబడి సిబ్బందిని కాపలా ఉంచినా అడ్డదారుల్లో సిబ్బంది కన్నుగప్పి గమ్యానికి రాళ్లు చేరవేస్తున్నారు. అంతా సక్రమంగా సాగిపోతుందంటున్న గనుల భూగర్భవనరుల శాఖ అధికారులు తరచూ అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని జరిమానా విధిస్తూనే ఉన్నారు. కొన్నిచోట్ల సిపార్సులు మరికొన్ని చోట్ల అక్రమార్కులతో కుమ్మక్కై ఇచ్చింది పుచ్చుకొని వదిలేస్తున్నారు. పట్టుబడిన వాహనాలు వివరాలను ఎవరైనా ప్రశ్నిస్తే గాని అధికారులు వెల్లడించడం లేదు. గ్రానైట్ రవాణా చేసే వాహనాల పరిస్థితి ఇలా ఉంటే స్థానికంగానే రాళు కొట్టి గృహ నిర్మాణాలకు పునాదిరాళ్లు కంకర కొట్టేందుకు సగానికి సగం అనధికారికంగానే తరలించేస్తున్నారు. ఇవన్నీ సంబంధిత శాఖల వారికి తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

యాదమరి మండలంలో కొట్టాలం గ్రామపంచాయతీ వీరిశెట్టిపల్లి, రిజర్వ్ ఫారెస్ట్‌లో గ్రినేట్ క్వారీలు జరుగుతున్నాయి. అలాగే డీకే చెరువు, బోడబండ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో గ్రానైట్ క్వారీలు జరుగుతున్నాయి. భూమిరెడ్డిపల్లి సమీపంలోని బోడ బండ రిజర్వ్ ఫారెస్ట్‌లో గ్రానైట్ క్వారీలు జరుగుతున్నాయి. ఈ క్వారీల గుండా మండల కేంద్రంలోని గ్రానైట్ ఫ్యాక్టరీలకు అనధికారికంగా రాత్రి వేళల్లో గ్రానైట్ ర్యాలీలు రాళ్లదిన్నెలను తరలిస్తున్నారు. భూమిరెడ్డిపల్లి వద్దనున్న క్వారీల నుంచి కొన్ని గ్రానైట్ రాళ్లు, గ్రానైట్ దిమ్మెలు రాత్రి వేళల్లో అనధికారికంగా ఓటేరిపల్లి, కృష్ణంపల్లి, మంగదానపల్లి, దసరాపల్లి గ్రామం మీదుగా గ్రానైట్ ఫ్యాక్టరీలకు అక్రమంగా రాళ్లు తరలిస్తున్నారు. చిత్తూరు – గుడియాత్తం రోడ్డులో రావలసిన లారీలు అడ్డదారుల్లో అధికారులు కళ్ళు కప్పి గ్రానైట్ రాళ్లు తరలిస్తున్నారు. రాత్రి వేళలో దసరా పల్లి గ్రామం మీదుగా గ్రానైట్ ర్యాలీలు అధికంగా వెళుతున్నాయి. కొన్ని సందర్భాల్లో దాసరపల్లి గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో గ్రానైట్ లారీలు వెళ్లకూడదని అడ్డుకున్నారు. సీనరీస్ బాధ్యతను ప్రైవేట్ సిబ్బందికి అప్పగించిన ఎక్కడైతే ప్రైవేట్ సిబ్బంది ఉన్నా వారి కళ్ళు నొప్పి అడ్డదారుల్లో అక్రమంగా గ్రానైట్ రాళ్లను దిమ్మెలను తరలిస్తున్నారు. మండలంలో కొన్నిచోట్ల అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్న మైనింగ్ అధికారులు తమ దృష్టికి ఏమి రానట్టుగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారు.

అక్రమంగా రాళ్లు తీసుకెళుతున్న లారీలు

బండ కుంట కట్టకు గండి

గండిపడి వృథాగా పోతున్న నీరు

- ఖాళీ అయిన చెరువు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ పార్వతి నగర్ ప్రక్కనున్న బండకుంట కట్టకు శుక్రవారం ఉదయం గండి పడింది. గంటల వ్యవధిలోనే కట్ట రెండుగా విడిపోయి బండకుంటలోని నీరు మొత్తం వృథాగా వెళ్లిపోయాయి. సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయుడు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం ఉదయం బండకుంట కట్టకు గండి పడిన విషయాన్ని రైతులు గుర్తించారన్నారు. గండిని పూడ్చేందుకు కట్టను కాపాడేందుకు తాము చేసిన ప్రయత్నాలు వృథా అయ్యాయన్నారు. చివరకు కట్ట రెండుగా విడిపోయి మధ్యకు గండిపడి నీరు మొత్తం చెరువులో ఖాళీ అయినట్లు పేర్కొన్నారు. విషయాన్ని మండల స్థాయి అధికారులకు వివరించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో నారాయణ పంచాయతీ కార్యదర్శి మేనక, సచివాలయ సిబ్బంది కలసి గండిపడ్డ బండకుంట ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గండిపడ్డ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు తెలియజేస్తామని, వారు వచ్చి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటారని చెప్పారు.

పరిశీలిస్తున్న అధికారులు

పట్టణ రోడ్లకు మరమ్మతులు

భూమి పూజ చేపడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల మరమ్మతు పనులను కమిషనర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 22వ వార్డు పరిధిలో కౌన్సిలర్ సురేష్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా పట్టణంలో కురిసిన వర్షానికి రోడ్లు గుంతల మయంగా మారడంతో వాటిని మరమ్మతు చేసి, ప్రజల ఇబ్బందులను తొలగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జాకీర్ అహ్మద్, సోము, జగన్, సురేష్, వేలు, శివ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలో బూత్ నెంబర్ 87లో టిడిపి సభ్యత్వం జోరుగా సాగుతోందని డేటా అడ్వైజర్ కిషోర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మట్లాడుతూ వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనిటీ ఇన్‌ఛార్జ్ రవియాదవ్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, బూత్ కన్వీనర్ షేక్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని వరత్తూరు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి యాదవ్, కృష్ణమ నాయుడు, దేవసుందరం, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ విజయవంతం చేయాలి'

ఉపాధ్యాయులతో సమీక్షిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-రొంపిచర్ల: మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని ఎస్-ఎస్‌సిఎంవో ఉదయలక్ష్మి, ఏఎంవో నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పులిచెర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో భాగంగా హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్, మీటింగ్ ప్రోగ్రాం గురించి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. మధ్యాహ్న భోజన పథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పులిచెర్ల ఎంఈవోలు సిద్ధరామయ్య, తాతయ్య, హెచ్‌ఎం సయ్యద్ సాహెబ్, వలీ, సిఆర్‌పి వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-గంగవరం: శ్మశాన స్థలాన్ని కేటాయించాలని మండలంలోని ఘనరాజుపల్లి పంచాయతీ మర్రిమకులపల్లి గ్రామస్తులు అధికారులను కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. శ్మశానానికి స్థల కేటాయింపు కోసం అనేకసార్లు స్థానిక అధికారులకు విన్నవించామన్నారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు తెలిపారు. శ్మశాన స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలకు వాగులు, వంకలు, చెరువుల్లో దహనక్రియలు చేపట్టాల్సి వస్తోందని వారు చెప్పారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామానికి శ్మశాన స్థలాన్ని కేటాయించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాకాల సుబ్రమణ్యం ఈ సందర్భంగా కోరారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

- తహశీల్దార్ సీతారాం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలో జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుడిపల్లి మండల తహశీల్దార్ సీతారాం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని 48రెవెన్యూ గ్రామాలలో సదస్సులు 6 నుండి జనవరి 8 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు వారి భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమావేశానికి ఆహ్వానం

ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని శ్రీహరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి విచ్చేయలని అధికారులు ఆహ్వానం పలికారు. ప్రజాప్రతినిధులు, పూర్వవిద్యార్థులు, విద్యావేతలు, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ సురేష్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్రసాద్, ఉపాధ్యాయులు వెంకమరాజు, వెంకటేష్ అందచేశారు.



బంగారుపాళ్యంలో



పుంగనూరులో

చిరస్మరణీయుడు అంబేద్కర్

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని పలువురు వక్తలు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలోని విగ్రహాలు, పలు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి ఘన ంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాసంఘ నేతలు, అంబేద్కర్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సోమల: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమల బస్టాండ్ కూడలిలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమ ంలో ఎస్ఐ శివశంకర్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి, రామనాథం, నాయకు లు ఎర్రబెల్లి రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం దర్గా కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ అముద, కమిషనర్ నరసింహ ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. నగరపాలక కార్యాలయం లో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్తూరు వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు స్థానిక వైసీపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గాయత్రిదేవి, లక్ష్మణస్వామి, శ్రీధర్, మధు రెడ్డి, అంజలీ రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పూతలపట్టులో జెడ్పీటిసి దేవిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు మాసలామని, ఎమ్మెస్ మణి, మరి కొంతమంది దళిత నాయకులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమం లో నాయకులు లోకనాథ్ రెడ్డి, మోహన్ మురళి, శ్రీనాథ్ రెడ్డి, వరప్రసాద్, గంగయ్య, భాస్కర్ రెడ్డి, రజనీకాంత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుల్ మణి, నరేష్, సురేష్, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వి కోట: భారత రాజ్యాంగ నిర్మాత దళిత బాంధవుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని వి కోట మండలంలో ఘనంగా నిర్వహించారు. వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ఎంపీపీ యువరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సం క్షేమ సంఘం అధికార ప్రతినిధి బంగారు నారాయ ణస్వామి, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తవణంపల్లి: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తవణంపల్లి మండలం అంబేద్కర్ దళిత యువజన సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకు లు మురుగన్, జగన్నాథం, షణ్ముగం, ఉమా పరదేశి, కుమార్, సుధాకర్, అనంత కుమార్, గోవిందస్వామి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సదుం: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అమ్మగారిపల్లి పంచాయతీ పరిధిలోని గుండ్లూరువారిపల్లిలో దళిత నాయకుడు మల్లెపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, ఆంజనేయులు, మురళి, వేణు, సిద్దయ్య, రాజు, రెడ్డిరాణి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తరువాత మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, జెడ్పిటిసి సోమశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: డాక్టర్ బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా అఖిలపక్ష నేతలు మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మునస్వామి, అనందరెడ్డి, నరసింహులు, రామ్మూర్తి, సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, జయశంకర్, బాలు, మంజు, నవీన్ రాజసింహ తదితరులు పాల్గొన్నారు.

విజయాపురం(నగరి): డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం దళిత్ పీపుల్ ఫ్రంట్ నాయకులు బస్టాండు ప్రాంగణ ంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిం చారు. కార్యక్రమంలో దళిత్ పీపుల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు గజేంద్రన్, వివిధ సంఘాల నాయకులు విజయ్ కుమార్, ఉమాపతి, తంగరాజు, హరి, రాజా, సందీప్, సుబ్రమణి, మహేష్, ఎయిల్, తులసిరాం, బాషా తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో..

స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో అంబేద్కర్ చిత్రపటానికి జడ్జి విష్ణువర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం న్యాయవ్యవస్థలో ఎంతటి ప్రా ధాన్యత వహిస్తుందో అందరికీ వివరించారు. కార్య క్రమంలో ఏపీపీ రామశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు ఈజీ బాబు, ఉప కార్యదర్శి అరుళ్, కోశాధికారి నాగరాజు, న్యాయవా దులు మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అక్కిసాని భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు కార్యాలయంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఆర్ అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు శ్రీనివాసులు, నాగరాజ, మంజు, భాస్కర్, ఈశ్వర్, నాగప్పా తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు పలమనేరు పట్టణంలోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నూర్ ఈశ్వర్, ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, నరసింహులు, రాజా, జయంతి, ఆంజనేయ, ధనమ్మ, శ్రీరామయ్య, రత్నమ్మ, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం, 49 కొత్తపల్లి మిట్ట కూడలిలో, మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద యువకులు మహిళలు గ్రామ పెద్దలు కలిసి అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుమన్, తహశీల్దార్ లోకనాథ పిళ్లై, మండల అధికారులు, పార్టీలకు అతీతంగా నాయకులు, దళిత సంఘాలు పాల్గొన్నారు.

కుప్పం టౌన్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, నాయకులు డాక్టర్ సురేష్ బాబు, కన్నన్, డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే దళిత నాయకులు ఎంఆర్‌పిఎస్ రాజ్ కుమార్, కందస్వామి తదితరులు సైతం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దొరస్వామి, కులసచివులు ఆచార్య కిరణ్ కుమార్‌లు విశ్వవిద్యాలయ సిబ్బందితో కలిసి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. అలాగే కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.

ఎస్ఆర్ పురంలో

బాబువి తప్పుడు హామీలు: పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: అధికారం కోసం చంద్రబాబు అన్ని తప్పుడు హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సర్కిల్లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలప్పుడు తప్పుడు హామీలు ఇచ్చారని వాటిని సోషల్ మీడియాలో నెరవేర్చలేదని అడిగితే కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నరని ఆరోపించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, మాజీ ముడ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, కొండవీటి నాగభూషణం, త్యాగరాజు, ఎంపీపీ

సోమలలో

టిడ్కో ఇళ్లకు మోక్షం ఎప్పుడో..

- బిల్లుల చెల్లింపులో జాప్యం
- పూర్తి కాని మౌలిక వసతులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఇండ్ల లేని పేదలకు అపార్టుమెంట్ పేరిట ఇళ్లు ఇస్తామన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంలో టిడ్కో ఇండ్ల నిర్మాణాకి శ్రీకారం చుట్టారు. సరిగ్గా 11ఏళ్లకు ముందు చిత్తూరు నగర పాలిక పరిధిలో లబ్దిదార్లును టిడ్కో ఇండ్ల నిర్మాణం కోసం ఎంపిక చేశారు. చిత్తూరు నగరానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న పూనేపల్లి వద్ద అపార్టుమెంట్ నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపిక చేశారు. స్వంత ఇంటి కల నెలవేరుతుందనే ఆశతో ఇళ్లు లేని పేద, మధ్యతరగతి వారు అపార్టుమెంట్ నివాసాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వడివడిగా లబ్దిదార్ల ఎంపిక పూర్తి చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించారు. టిడ్కో కంపెనీ ఏజెన్సీ అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టింది. దాదాపు 75శాతం నిర్మాణం పూర్తి అవుతున్న సందర్భంగా గత అసెంబ్లి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెంది వైకాపా అధికారంలోకి రావడంతో టిడ్కో ఇండ్లు నిర్మాణం ఆగిపోయింది. 2024 ఎన్నికల ముందు టిడ్కో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్దిదార్లకు అప్పగించేలా మౌళిక వసతుల పనులు పూర్తి చేసేందుకు గత వైకాపా ప్రభుత్వం ప్రయత్నించింది. 2013 ఫిబ్రవరిలో లబ్దిదార్లతో సమావేశం నిర్వహించి అపార్టుమెంట్‌లో ఇండ్లును లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు గ్రౌండ్‌ఫ్లోర్ కేటాయించారు. రోడ్లు, డ్రైనేజి, తాగునీరు, వీధిలైట్లు వంటి మౌళిక వసతులు పూర్తి చేసిన వెంటనే సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్దిదార్లకు సూచించారు. 2014ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో టిడ్కో ఇండ్ల అప్పగింత తిరిగి మొదటికి

పూనేపల్లి వద్ద నిర్మించిన టిడ్కో ఇండ్లు

వచ్చింది. రాష్ట్రంలో కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్లు పూర్తి చేసి లబ్దిదార్లకు అప్పగిస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 150రోజులు కావస్తున్నా టిడ్కో ఇండ్లు అప్పగింత అతిగతి లేదు.

బిల్లులు చెల్లింపులో జాప్యం

పూనేపల్లి వద్ద నిర్మాంచిన టిడ్కో ఇండ్ల మౌళిక వసతులకు నోచుకోకపోవడానికి కారణం టిడ్కో ఇండ్ల నిర్మాణం చేపట్టిన కంపెనీకి దాదాపు రూ.20 కోట్లుకు పైగా బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లుల జాప్యంతో మౌళిక వసతులైన వీధిలైట్లు, డ్రైనేజి, తాగునీరు, రోడ్లు నిర్మాణం అసంపూర్ణంగా ఉన్నాయి. టిడ్కో ఇండ్ల నిర్మాణం బ్యాంకుల నుంచి 2, 3లక్షలు ఋణాలు పొందిన లబ్దిదార్లకు వడ్డీ భారం పెరగడంతో పాటు బ్యాంకుల నుండి పొందిన ఋణాలు తిరిగి చెల్లించాలంటూ నోటీసులు అందుతున్నాయని లబ్దిదార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన టిడ్కో ఇండ్లు మౌళిక వసతులు ఇప్పటికైనా పూర్తి చేసి లబ్దిదార్లకు అప్పగించాలని కోరుతున్నారు.

పనులు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

మున్సిపాలిటీకి అనుకూలంగా కోర్టు తీర్పు

ప్రజాశక్తి-పలమనేరు: 2012లో మున్సిపాలిటీ కట్టవలసిన టాక్స్ కట్టకుండా లైసెన్సు లేకుండా బ్రాందీ షాపుల వ్యాపారం నడిపిన ఐదు మందిపై అప్పటి కమిషనర్ వెంకటేశ్వర్లు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సి కృష్ణమూర్తి, గోపీనాథ్రెడ్డి, గోవిందు, మునస్వామి, మునిరత్నంలపై ఫైల్ చేసిన కేసుకు సంబంధించి కోర్టు శుక్రవారం మున్సిపాలిటీకి అనుకూలంగా తీర్పు వెల్లడించింది. పర్యవసానంగా వారు మున్సిపాలిటీకి కట్టవలసిన టాక్స్ మొత్తం ఒక్కొక్కరు రూ.63,500 చొప్పున కట్టాలని తీర్పు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎవరైనా మున్సిపాలిటీకి కట్టవలసిన టాక్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, చట్టానికి ఎవరు అతీతులు కారని పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు.

బాల్యవివాహాలు అరికట్టేందుకు కృషి

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ వినతశ్రీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీడీపీవో వినతశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కిశోర వికాసంపై అంగన్వాడీ, ఏఎన్ఎంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, ఎంఈవో ఆంజనేయులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కిశోరి వికాసంపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం రక్తహీనత విద్య వైద్యం పోషణ అభియాన్ తదితరాంశాలపై ట్రైనింగ్ అధికారులు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు దివ్య దుర్గాదేవి, యోగ మాస్టర్ గోపికృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి రమ, అంగన్వాడీ సూపర్వైజర్లు నాగరత్నమ్మ, సంగీత, లెక్చరర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి వెళ్లే దారి అడ్డగింత

- రోడ్డు అడ్డుగా గొయ్యి తవ్వేసిన వైనం
- న్యాయం చేయాలన్న గ్రామస్తులు

సంఘటన స్థలంలో ఉన్న గ్రామస్తులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఆ గ్రామంలో చోటుచేసుకున్న చిన్నపాటి గొడవలకు ఓ వ్యక్తి గ్రామానికి దారి లేకుండా జెసిబి సహాయం దారికి అడ్డంగా గొయ్యి తీశారు. ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.. మండలంలోని అగ్గిచేనుపల్లి పంచాయతీ, పొదలకుంట గ్రామంలో ఈ సంఘటన జరిగింది. న్యాయం కోసం గ్రామస్తులు తహశీల్దార్ రమేష్ బాబుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సిబ్బందిని సంఘటన స్థలానికి వెళ్లి సమస్య పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు.

'గిరిజనులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి'

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలోని గిరిజనులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అక్కులప్ప నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం నారా చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన, ఆదివాసి విద్యార్థుల పలు రకాల సమస్యలను చర్చించినట్లు వెల్లడించారు. వర్సిటీలలో, ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో 17 విశ్వ విద్యాలయాల్లో నియమించే ఉపకులపతుల పదవులలో ఎస్టీలకు అవకాశం కల్పించాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాలలో తాగునీటి, రోడ్డు, అవస్థాపన సౌకర్యాల కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

ప్రత్యేక ప్రతిభావంతులను ప్రోత్సహించండి

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో సమగ్ర శిక్షా వారిచే నిర్వహించిన ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ ప్రేమలత మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులను చిన్నచూపు చూడొద్దని చూడరాదని, వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు అన్ని రంగాలలో చవిచూస్తామని కొనియాడారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న పతకాలను వినియోగించుకోవాలని, భవిత కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు అందిస్తున్నారని తెలిపారు.

బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి:): ఏనుగుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు డిమాండ్ చేశారు. తిరుపతి ,చిత్తూరు జిల్లాలలో ఏనుగుల నుండి రైతులను, రైతులు వేసుకున్న పంటను కాపాడాలని లేని పక్షంలో రైతు సంఘం ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధంగా ఉందన్నారు. పది రోజులుగా చిత్తూరు, తిరుపతి జిల్లాలలో ఏనుగుల గుంపు రైతు పొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తూ ఉంటే ఫారెస్టు రెవెన్యూ అధికారులు ఎవరికి ఊడిగం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిన్నగొట్టిగల్లు మండలం పరిసర గ్రామాలలో ఏనుగుల గుంపు పడి ధ్వంసం చేసిన రైతులు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు.

35వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుచానూరులో 35 వేల మందికి అన్నదానం చేయడం గొప్ప విషయమని తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి గొప్ప అన్నదాత అని, ప్రతి ఏడాది పంచమి తీర్థం సందర్భంగా ప్రతి శనివారం అమ్మవారి భక్తులకి అన్నదానం చేయడం గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా వుందని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుచానూరు సర్పంచ్ కె రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పంచమి తీర్థం సందర్భంగా అమ్మవారి భక్తులకు గురువారం సాయంత్రం ఐదు వేల మందికి పొంగలి, వడ, శుక్రవారం ఉదయం ఐదు వేల మందికి పొంగలి, వడ, శుక్రవారం 25 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసి నరేష్ రెడ్డి, వేమూరు ఎంపిటిసి బి యోగానంద రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసిలు, వార్డు సభ్యులు , ఆర్ఆర్ యూత్ వైసిపి నాయకులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

తండ్రిని బండరాయితో కొట్టి చంపిన కొడుకు

ప్రజాశక్తి-రొంపిచర్ల: తండ్రిని కొడుకు బండరాయితో కొట్టి చంపిన ఘటన శుక్రవారం పులిచర్ల మండలంలో వెలుగుచూసింది. పులిచెర్ల మండలం పులిచర్ల పంచాయతీ సురేంద్ర నగర్ కాలనీకి చెందిన గోపాల్ (45) మొదటి భార్య దేవిల కుమారుడు ధనుష్(23) తండ్రితో గొడవపడ్డాడు. గోపాల్ మొదటి భార్య చనిపోవడంతో రెండవ వివాహం చేసుకున్నాడు. మద్యానికి బానిసైన గోపాల్‌ను అతని భార్య పిల్లలు వదిలి దూరమయ్యారు. ఈ క్రమంలో మద్యం తాగిన మైకంలో కుమారుడి పైన నీవల్లే నాకు భార్యాబిడ్డలు దూరమయ్యారని రోజూ గొడవపడేవాడు. ఈ గొడవలు భరించలేక గురువారం రాత్రి ధనుష్ మద్యం తాగి, తండ్రితో గొడవపడి, వారి ఇంట్లో హాల్‌లో పడుకుని నిద్రపోతుండగా ధనుష్ పెద్ద బండరాయితో తండ్రిని తల మీద కొట్టి చంపేశాడు. సమాచారం అందుకున్న కల్లూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో అక్కడికి చేరుకుని ధనుష్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి-విజయపురం(నగరి): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ మహేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు మట్టిరోడ్డు వద్ద కాపుకాసినట్లు చెప్పారు. నగరి మండలంలోని నెత్తంకండ్రిగ వద్ద తచ్చూరు –బెంగళూరు కొత్త హైవేకు సమీపంగల మట్టి రోడ్డులో గంజాయి సరఫరా చేస్తున్న తిరుత్తణికి చెందిన రాజేంద్రప్రసాద్(25), నగరి మండలం ఓజీ కుప్పం గ్రామానికి చెందిన సతీష్ (33), తులసీందర్ (32)లను మండల డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి సుమారు 1500గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం నగరి జూనియర్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. గంజాయి సరఫరాదారులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను డీఎస్పీ, ఎస్పీలు అభినందించారు.

కార్లు దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పరిధిలో కార్లు దొంగలించడం, పలు మోసాలకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ నరసింహరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాకు వివరాలను వెల్లడించారు. పలమనేరు పరిధిలో పలు కార్లు దొంగతనం, మోసాలకు పాల్పడ్డ కేసుల్లో నిందితుడి కోసం విచారణ చేపట్టామన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సుబ్బన్న జోయాల్‌ను పట్టణ పరిధిలో శుక్రవారం ఉదయం అరెస్ట్ చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి అతని వద్ద నుంచి రూ.60 లక్షలు విలువచేసే 11కార్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఛేదనలో పలమనేరు సిఐ నరసింహారాజు, గంగ వరం సీఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.